క్లుప్తంగా

ఆర్-9 లిఫ్ట్‌కు నీటి విడుదల

మునగాల: మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో గల ఆర్-9 లిఫ్ట్ ద్వారా సాగు భూములకు గురువారం సిబ్బంది సాగునీరు విడుదల చేశారు. ఇటీవల సాగర్ ఎడమ కాలువకు గండి పడడంతో 25రోజులుగా ఈ లిఫ్ట్ ద్వారా సాగునీటి విడుదల నిలిచిపోయింది. దీంతో వరిపైర్లు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి పాలేరు కాలువకు మునగాల హెడ్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల చేయడంతో లిఫ్ట్ చైర్మన్ వి.లింగారెడ్డి ఆదేశాల మేరకు నీటిని విడుదల చేసినట్లు సిబ్బంది తెలిపారు.

సిరిపురంలో వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్

నడిగూడెం: మండల పరిధిలోని సిరిపురంలో అదే గ్రామానికి చెందిన జంపాల శ్రీనివాస్ తన తల్లిదండ్రులు జంపాల భిక్షం, కోటమ్మ జ్ఞాపకార్థం గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శెట్టి జ్యోతి, దేవస్థాన చైర్మన్ తాళ్లూరి రమేష్, తాళ్లపల్లి భాస్కర్, వెంకటరత్నం, జంపాల సత్యనారాయణ, జంపాల వెంకన్న పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ నిర్వహణపై శిక్షణ తరగతులు

మోతె: మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్వహణపై మోతె, చివ్వెంల క్లస్టర్ గ్రామాల నీటి సహాయకులకు చేపట్టిన శిక్షణా తరగతులను ఎస్ఈ వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పాండు, ఈఈ గ్రిడ్ అరుణాకర్, ఏఈ మణికంఠ, సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

మునగాల: స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు గురువారం మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ స్రవంతి మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి రవీందర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ, ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



నేరేడుచర్లలో ఎంఈఓ, ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల: మండల విద్యాశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన నేరేడుచర్ల మండల దిర్శించర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుట్లూరి సత్యనారాయణరెడ్డితోపాటు, ఉత్తమ ఉపాధ్యాయుడు నకిరేకంటి విజయ్‌కుమార్, పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసిన పదవీ విరమణ పొందిన కోటిరెడ్డిలను తోటి ఉద్యోగులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్, అశోక్, శ్రీనివాస్, స్వాతి పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓ వెంకటాచారిని సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

మఠంపల్లి: ఎంఈఓగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటాచారిని మండల ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. వారిలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కిరీటం, నేలపట్ల సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు, నాయకులు తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి అక్షర ప్రతిభా పురస్కారాలకు ఎంపిక

మునగాల: వివిధ విభాగాల్లో ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులను అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేసింది. మునగాల మండలంలో ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయుడిగా జగన్నాథపురం యూపీఎస్‌లో పనిచేస్తున్న వక్కంతుల భరత్‌బాబు, మండల కేంద్రంలోని ఎస్‌బీఐలో మేనేజర్ ఐ.జులియాన, ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయుల విభాగంలో మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి ఎంపికయ్యారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్‌లో ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సీ, ప్రొఫెసర్ కోదండరామ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

లో లెవల్ ఇక్కట్లు

- వర్షం వస్తే రాకపోకలు బంద్
- వాహనదారులకు తప్పని ఇబ్బందులు



జాన్‌పహాడ్‌కు వెళ్లే దారిలో నర్సయ్యగూడెం వద్ద కల్వర్టుపై ప్రవహిస్తున్న వరద నీరు

నేరేడుచర్ల: నేరేడుచర్ల నుంచి జాన్‌పహాడ్‌కు వెళ్లే దారిలో నర్సయ్యగూడెం వద్ద ఉన్న లోలెవల్ కల్వర్టుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చిందంటే కల్వర్టుపై నుంచి వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ప్రతి నిత్యం ఈ రోడ్డు మార్గం ద్వారా నేరేడుచర్ల, పాలకీడు మండలాల ప్రజలు, విద్యార్థులు, జాన్‌పహాడ్ దర్గాకు వెళ్లే భక్తులు, వివిధ సిమెంట్ ఫ్యాక్టరీలకు వెళ్లే వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వర్షాలు వచ్చినప్పుడల్లా రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో ద్విచక్ర వాహనాలు వాగులో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు బ్రిడ్జి నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల మున్సిపాలిటీకి మంజూరైన రూ.15 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టినప్పటికీ కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలను పంపించలేదు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు. అధికారులు స్పందించి జాన్‌పహాడ్ రోడ్డు లో లెవల్ కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మించాలి



నేరేడుచర్ల– జాన్‌పహాడ్ వెళ్లే రోడ్డులో నర్సయ్యగూడెం వద్ద లో లెవల్ కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. వర్షం వస్తే ఈ రోడ్డుపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు సాగించడం ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించాలి.

– తురుక తిరుపతిరావు, దిర్శించర్ల

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం



లోలెవల్ కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికిగాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం. అదేవిధంగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

– బచ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ చైర్మన్, నేరేడుచర్ల

విద్యార్థులను మార్గమధ్యలోనే దింపేశారు!



నడిగూడెం వద్ద రోడ్డుపై వేచిఉన్న విద్యార్థులు

నడిగూడెం: ఆర్టీసీ బస్సులో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులను రోడ్డు బాగా లేదన్న కారణంతో డ్రైవర్, కండక్టర్‌లు విద్యార్థులను మార్గమధ్యంలోనే దించేసి వెళ్లిపోయారు. నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో చదువుకుంటున్న ఎకలాస్‌ఖాన్‌పేట, రామాపురం, చాకిరాల గ్రామాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉదయం ఆర్టీసీ బస్సులో పాఠశాలకు వెళ్తున్నారు. ఈక్రమంలో నడిగూడెం సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద రహదారి దెబ్బతినడంతో రోడ్డు బాగా లేదని, సాయంత్రం కూడా బస్సు రాదని చెప్పి విద్యార్థులను అక్కడే దించేసి వెళ్లిపోయారు. దీంతో వారు ఎటు పోవాలో తెలియక అక్కడే వేచి ఉన్నారు. ఇంతలో ఓ ప్రైవేట్ స్కూల్‌లో పని చేస్తున్న మందుల రాంబాబు పాఠశాలకు చెందిన మినీ బస్సులో వారిని ఎక్కించుకొని వారి గ్రామాలకు తీసుకెళ్లాడు. విద్యార్థులను మార్గమధ్యంలో వదిలేసిన ఆర్టీసీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

పాలకవీడు: రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును గమనిస్తున్న ప్రజలు బీజేపీకి జైకొడుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. గురువారం పాలకవీడు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కొత్తూరు వెంకటేశ్వర్లు, నరినాయక్, కాటూరు శేషగిరి, మంద చినలాజరు, పుట్ల నాగేశ్వరరావు, కొత్తపల్లి శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని వినతి



డీఈఈకి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మునగాల: మండలంలోని కొక్కిరేణి శివారులో సాగర్ ఎడమకాలువపై ఏర్పాటు చేసిన ఎల్- 30, 31 ఎత్తిపోతల పథకంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎత్తిపోతల పథకం చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతులు కోరారు. ఈమేరకు గురువారం ట్రాన్స్‌కో డీఈఈ వెంకటకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. లిఫ్ట్‌కు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లలో సిటీ, పీటీ కాయలు, కేబుల్ వైర్లు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదన్నారు. లిఫ్ట్ కింద సాగుచేసిన వరిపంటలకు నీరు అందక ఎండిపోతున్నాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతుసంఘం నాయకుడు పల్లె వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రైతులు సైదులు, పోలెబోయిన హుస్సేన్ ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



హుజూర్‌నగర్: పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది

హుజూర్‌నగర్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పురపాలక సంఘ కార్యాలయ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ స్కూల్‌లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలిగించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

నేరేడుచర్ల: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 12వ వార్డులో తడి, పొడి చెత్తపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

గరిడేపల్లి: పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ సరోజ అన్నారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్ పాల్గొన్నారు.

అధికారుల శ్రమదానం

చిలుకూరు: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం చిలుకూరు తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు శ్రమదాన చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నేరేడుచర్ల: ఇటీవల కురిసిన వర్షానికి నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. వరదల్లో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల నిర్మాణానికి రూ.50 వేలు ఇవ్వాలని, ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్న బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ నాయకులు సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, లక్ష్మి, వెంకన్న, వెంకట్, అంజయ్య, అంజి, పద్మ, వెంకటమ్మ తదితరులున్నారు.

సామూహిక సీమంతం

మేళ్లచెరువు: మండల కేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణ మండపంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ అస్గర్‌అలీ, ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాతం, ఎంపీఓ గోపి, సూపర్‌వైజర్‌లు , అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



సామూహిక సీమంతంలో పాల్గొన్న తహసీల్దార్ జ్యోతి, ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాతం తదితరులు

తెలంగాణ నారీ శక్తికి ప్రతీక ఐలమ్మ



హుజూర్‌నగర్: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రజక సంఘం నాయకులు

హుజూర్‌నగర్: తెలంగాణ నారీ శక్తికి ప్రతీక చాకలి ఐలమ్మ అని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

ఐలమ్మ నేటితరానికి మార్గదర్శి..

చాకలి ఐలమ్మ నేటితరానికి ఒక మార్గదర్శి అని రజక లాండ్రీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉపేందర్, రాంబాబు, శ్రీను, అంజి, నరసింహారావు, పిచ్చయ్య, నరసింహారావు, సాయిబాబా పాల్గొన్నారు

ఐలమ్మ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

కోదాడరూరల్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని రజకసంఘం నాయకులు అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా కోదాడ పట్టణ రజకసంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్లయ్య, నరేందర్, నాగేశ్వరరావు, కోటయ్య, డీఎస్ స్వామి, పాపయ్య, రమణయ్య, భిక్షం, లింగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే నయీం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పైడిమర్రి సత్తిబాబు, మేదర లలిత, పిట్టల భాగ్యమ్మ, ఇమ్రాన్‌ఖాన్, సుందర్‌బాబు, అభిదర్‌నాయుడు, మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

నడిగూడెం: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం ఎదుట గురువారం రజక వృత్తి దారులు సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు కొరట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముసుకు వీరస్వామి, నాయకులు మల్లెల వెంకన్న, గుండు విజయరామారావు, కంభంపాటి శ్రీను, గుండు లింగరాజు, కాసాని శ్రీరాములు, మోసిన పాపయ్య, రాజశేఖర్, దున్నా సురేష్ పాల్గొన్నారు.

పాలకవీడు: సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పాలకవీడు మండల కేంద్రంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్, పగడాల మట్టేష్, కొండ యల్లయ్య, బీసీ సంఘం నాయకుడు శ్రీను, రజక సంఘం నాయకుడు వెంకన్న పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళి

నేరేడుచర్ల: తెలంగాణ సాయుధ పోరాటానికి మార్గదర్శిగా నిలిచిన చాకలి ఐలమ్మను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిగా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కోదమగుండ్ల నగేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూళిపాల ధనుంజయనాయుడు కోరారు. గురువారం నేరేడుచర్లలోని ప్రధాన కూడల్లో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్, రాపోలు నవీన్, సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రామస్వామి, సతీష్‌రెడ్డి, నాగార్జున, రాము, వెంకన్న, భరత్ పాల్గొన్నారు.

మునగాల తహసీల్దార్ కార్యాలయంలో..

మునగాల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంతో పాటు స్థానిక గణపవరం క్రాస్‌రోడ్డులో రజకసంఘం ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్ ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి, రజకసంఘం నాయకులు సీహెచ్ సీతారాం, తంగెళ్ల నాగేశ్వరరావు, పాపారావు, బూతరాజు వెంకన్న, తంగెళ్ల వెంకన్న, సందీప్, నాగరాజు, నవీన్, వీరబాబు, శ్రీనివాస్, వెంకన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి

నేరేడుచర్ల: మున్సిపల్ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నేరేడుచర్ల : ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



హుజూర్‌నగర్: ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి



మునగాల: చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్, ఎంపీడీఓ



నడిగూడెం: నివాళులర్పిస్తున్న నాయకులు



కోదాడ రూరల్: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



పాలకవీడు: చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

మోతె: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన గ్రామశాఖ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. ఎర్రబోయిన మల్సూర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, ఎలుగు మధు, చేగువీరా, కోడి లింగయ్య, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

మునగాల ఎంఈఓగా వెంకటేశ్వర్లు

మునగాల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పిడతల వెంకటేశ్వర్లు ఎంఈఓగా నియామకమయ్యారు. గురువారం స్థానిక ఎమ్మార్సీలో ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు.

టైలర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నేరేడుచర్ల: నేరేడుచర్ల టైలర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అంజయ్య ఎన్నికయ్యారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గరిడేపల్లి: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్ఐ చలిగంటి నరేష్ అన్నారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలో రిటైర్డ్ ఎంఈఓ నలబోలు వెంకట్‌రెడ్డి అందించిన బారీకేడ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అక్బర్‌అలీ, పాతకోటి లింగారెడ్డి, కందుల వెంకటరెడ్డి, గుగులోతు రవినాయక్, అక్బర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

గరిడేపల్లి: హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ అన్నారు. గురువారం గడ్డిపల్లిలో రైస్‌మిల్లు కార్మికులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సుధాకర్, సత్తయ్య, రాంబాబు, వెంకట్ రెడ్డి, సైదా, హుస్సేన్, మల్లయ్య, వెంకన్న, శ్రీను, వీరబాబు, నారాయణ, వెంకటయ్య పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) హుజూర్‌నగర్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి, కోశాధికారిగా సీహెచ్ గోవింద్, కార్యదర్శులను ఎన్నుకున్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి: మఠంపల్లిలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దామోదర్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కిరణ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, స్రవంతి, కోశాధికారిగా చంద్రశేఖర్, కార్యదర్శులు ఎన్నికయ్యారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : సూర్యాపేటలో ఈనెల 29, 30 తేదీల్లో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం సీనియర్ నాయకులు సైదులు, దామోదర్ కోరారు. గురువారం హుజూర్‌గర్‌లో నిర్వహించిన సమావేశంలో మహాసభల పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, జహూరే అలం, లక్ష్మీకాంత్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, చిక్కుళ్ల గోవింద్, జనార్దన్ రెడ్డి, కమల, సుహాసిని, జ్యోతి, రేణుక పాల్గొన్నారు.

చెరువుకట్ట మరమ్మతుల పరిశీలన

మఠంపల్లి: మఠంపల్లి సమీపంలోని మామిళ్ల చెరువు కట్ట మరమ్మతులను రూ.కోటి 89లక్షలతో చేపట్టారు. ఈమేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు పనులను పరిశీలించారు. వారి వెంట మల్లికంటి బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ ప్రభుదాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి శౌరీ, నాగేశ్వరరావు, గోపి, వెంకటయ్య ఉన్నారు.

ఇసుక డంప్ సీజ్

మోతె: పాలేరు వాగులో అక్రమంగా ఇసుకను తోడి మోతె మండల పరిధిలోని నర్సింహాపురం, రావికుంటతండా, ఉర్లుగొండ గ్రామాల్లో నిల్వ చేసిన 30 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను గురువారం తహసీల్దార్ సంఘమిత్ర పోలీసులతో కలిసి సీజ్ చేశారు. అంతేకాకుండా పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు.

నేత్రదానం

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మినరసింహారావు, వెంకటేశ్వర్లు తల్లి పోలిశెట్టి రమణమ్మ (90) బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేయడంతో గురువారం వారు వచ్చి నేత్రాలను సేకరించారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

మునగాల: నల్లగొండ జిల్లా కలెక్టర్ ఎంపీడీఓతో పాటు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసినందుకు నిరసనగా గురువారం మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్, ఎంపీఓ దారా శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు: నల్లగొండ జిల్లాలో గడ్డి కోసే యంత్రాలు, ఫాగింగ్ మిషన్లు కొనలేదని ఎంపీడీఓ, ఇద్దరు కార్యదర్శులను కలెక్టర్ సస్పెండ్ చేయడంతో గురువారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామకార్యదర్శులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీష్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



చిలుకూరు: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న గ్రామ కార్యదర్శులు

పీడీఎస్‌యూ ఉత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మఠంపల్లి: పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మాశోతుచందర్‌రావు కోరారు. గురువారం మండల కేంద్రంలో అర్ధ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్, రాఖీ, నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చిలుకూరు: మండలంలోని నారాయణపురం గ్రామంలో వరద బాధితులకు కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఇమామ్ ఏ షఫీ అందజేసిన నిత్యావసర వస్తువులను గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. బాధితులకు ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

మఠంపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని మంచ్యాతండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.